| కొరింథీ రెండవ పత్రిక-12వ అధ్యాయము | | 2nd Corinthians 12 |
|---|---|---|
| అతిశయపడుట నాకు తగదు గాని అతిశయ పడవలసి వచ్చినది. ప్రభువు దర్శనములను గూర్చియు ప్రత్యక్షతలను గూర్చియు చెప్పుదును. | 1 | It is not expedient for me doubtless to glory. I will come to visions and revelations of the Lord. |
| క్రీస్తునందున్న యొక మనుష్యుని నేనెరుగుదును. అతడు పదు నాలుగు సంవత్సరముల క్రిందట మూడవ ఆకాశమునకు కొనిపోబడెను. అతడు శరీరముతో కొనిపోబడెనో నేనెరుగను, శరీరము లేక కొనిపోబడనో నేనెరుగను. అది దేవునికే తెలియును. | 2 | I knew a man in Christ above fourteen years ago, (whether in the body, I cannot tell: or whether out of the body, I cannot tell: God knoweth;) such an one caught up to the third heaven. |
| అట్టి మనుష్యుని నేనెరుగుదును. అతడు పరదైసు లోనికి కొనిపోబడి వచింపశక్యము కాని మాటలువినెను. | 3 | And I knew such a man, (whether in the body, or out of the body, I cannot tell: God knoweth;) |
| ఆ మాటలు మనుష్యుడు పలుక గూడదు. అతడు శరీరముతో కొనిపోబడెనో శరీరము లేక కొనిపోబడెనో నేనెరుగును, అది దేవునికే తెలియును. | 4 | How that he was caught up into paradise, and heard unspeakable words, which it is not lawful for a man to utter. |
| అట్టి వాని గూర్చి అతిశయింతును నా విషయమైతేనో నా బలహీనత యందే గాక వేరు విధముగాఅతిశయింపను. | 5 | Of such an one will I glory: yet of myself I will not glory, but in mine infirmities. |
| అతిశయపడుటకు ఇచ్ఛయించినను, నేను సత్యమే పలుకుదును గనుక అవివేకిని కాకపోదును గాని నాయందు ఎవడైనను చూచిన దానికన్నను నావలన వినిన దానికన్నను నన్ను ఎక్కువ ఘనముగా ఎంచునేమో యని అతిశయించుట మానుకొనుచున్నాను. | 6 | For though I would desire to glory, I shall not be a fool; for I will say the truth: but now I forbear, lest any man should think of me above that which he seeth me to be, or that he heareth of me. |
| నాకు కలిగిన ప్రత్యక్షతలు బహువిశేషముగా ఉన్నందున నేనత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము నాకు శరీరములో ఒక ముల్లు, నేను అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము, నన్ను నలగగొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెను. | 7 | And lest I should be exalted above measure through the abundance of the revelations, there was given to me a thorn in the flesh, the messenger of Satan to buffet me, lest I should be exalted above measure. |
| అది నా యొద్ద నుండి తొలగిపోవలెనని దాని విషయమై ముమ్మారు ప్రభువును వేడుకొంటిని. | 8 | For this thing I besought the Lord thrice, that it might depart from me. |
| అందుకు - నా కృప నీకు చాలును. బలహీనతయందు నా శక్తి పరిపూర్ణ మగుచున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తమును విశేషముగా నా బలహీనతల యందే బహు సంతోషముగా అతిశయ పడుదును. | 9 | And he said unto me, ***My grace is sufficient for thee: for my strength is made perfect in weakness.*** Most gladly therefore will I rather glory in my infirmities, that the power of Christ may rest upon me. |
| నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను. గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన బలహీనతలలోను నిందలలోను ఇబ్బందులలోను హింసలలోను ఉపద్రవముల లోను నేను సంతోషించుచున్నాను. | 10 | Therefore I take pleasure in infirmities, in reproaches, in necessities, in persecutions, in distresses for Christ's sake: for when I am weak, then am I strong. |
| నేనవివేకినైతిని, మీరే నన్ను బలవంతము చేసితిరి. నేను మీ చేత మెప్పు పొందవలసినవాడను, ఏలయనగా నేను ఏ మాత్రపు వాడను కాక పోయినను మిక్కిలి శ్రేష్ఠులైన ఈ అపొస్తలుల కంటె నేను ఏ విషయములోను తక్కువ వాడను కాను. | 11 | I am become a fool in glorying; ye have compelled me: for I ought to have been commended of you: for in nothing am I behind the very chiefest apostles, though I be nothing. |
| సూచక క్రియలను అద్భుతములనుమహత్కార్యములనుచేయుటవలన అపొస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనుపరచబడెను. | 12 | Truly the signs of an apostle were wrought among you in all patience, in signs, and wonders, and mighty deeds. |
| నేను మీకు భారముగా ఉండకపోతినను విషయములో తప్ప, మరి ఏ విషయములో మీరితర సంఘముల కంటె తక్కువ వారైతిరి? నేను చేసిన ఈ అన్యాయమును క్షమించుడి. ఇదిగో, ఈ మూడవ సారి | 13 | For what is it wherein ye were inferior to other churches, except it be that I myself was not burdensome to you? forgive me this wrong. |

| | | |
|---|---|---|
| మీయొద్దకు వచ్చుటకు సిద్ధముగా ఉన్నాను వచ్చినప్పుడు మీకు భారముగా నుండను. మీ సొత్తును కాదు, మిమ్మునే కోరుచున్నాను. పిల్లలు తలిదండ్రుల కొరకు గాదు, తల్లిదండ్రులే పిల్లల కొరకు ఆస్తి కూర్చతగినది గదా? | 14 | Behold, the third time I am ready to come to you; and I will not be burdensome to you: for I seek not your's but you: for the children ought not to lay up for the parents, but the parents for the children. |
| కాబట్టి నాకు కలిగినది యావత్తు మీ ఆత్మల కొరకు బహు సంతోషముగా వ్యయపరచెదను నన్నును నేను వ్యయ పరచుకొందును. నేను మిమ్మును ఎంత ఎక్కువగా ప్రేమించుచున్నానో అంత తక్కువగా మీరు నన్ను ప్రేమింతురా? | 15 | And I will very gladly spend and be spent for you; though the more abundantly I love you, the less I be loved. |
| అది ఆలాగుండనియ్యుడి. నేను మీకు భారముగా ఉండలేదు గాని యుక్తిగలవాడనై మిమ్మును తంత్రము చేత పట్టుకొంటిని అని చెప్పుదురేమో. | 16 | But be it so, I did not burden you: nevertheless, being crafty, I caught you with guile. |
| నేను మీ యొద్దకు పంపిన వారిలో ఎవనివలననైనను మిమ్మును మోసపుచ్చి ఆర్జించుకొంటినా? | 17 | Did I make a gain of you by any of them whom I sent unto you? |
| మీ యొద్దకు వెళ్ళుటకు తీతును హెచ్చరించి అతనితో కూడా ఒక సహోదరుని పంపితిని. తీతు మిమ్మును మోసపుచ్చి యేమైన ఆర్జించుకొనెనా? మేము ఒక్క ఆత్మ వలననే ఒక్క అడుగుజాడలయందే నడుచుకొనలేదా? | 18 | I desired Titus, and with him I sent a brother. Did Titus make a gain of you? walked we not in the same spirit? walked we not in the same steps? |
| మేమింత వరకు మా విషయమై మీకు సమాధానము చెప్పుకొను చున్నామని మీకు తోచునేమో. దేవుని యెదుటనే క్రీస్తు నందు మాటలాడుచున్నాము .ప్రియులారా, మీ క్షేమాభి వృద్ధికొరకు ఇవన్నియు చెప్పుచున్నాము. | 19 | Again, think ye that we excuse ourselves unto you? we speak before God in Christ: but we do all things, dearly beloved, for your edifying. |
| ఎందుకనగా, ఒకవేళ నేను వచ్చినప్పుడు మీరు నా కిష్టులుగా ఉండరేమో ననియు, నేను మీ కిష్టుడనుగా నుండునేమో ననియు, ఒకవేళ కలహమును అసూయయు క్రోధములును కక్షలును కొండెములును గుస గుస లాడుటలును ఉప్పొంగుటలును అల్లరులును ఉండునేమో అనియు, | 20 | For I fear, lest, when I come, I shall not find you such as I would, and that I shall be found unto you such as ye would not: lest there be debates, envyings, wraths, strifes, backbitings, whisperings, swellings, tumults: |
| నేను మరల వచ్చినప్పుడు నా దేవుడు మీ మధ్య నన్ను చిన్నబుచ్చునేమో అనియు, మునుపు పాపము చేసి తాము జరిగించిన అపవిత్రత, జారత్వము, పోకిరి చేష్టల నిమిత్తము మారుమనస్సు పొందని అనేకులను గూర్చి దుఃఖపడవలసి వచ్చునేమో అనియు భయపడుచున్నాను. | 21 | And lest, when I come again, my God will humble me among you, and that I shall bewail many which have sinned already, and have not repented of the **uncleanness** and fornication and lasciviousness which they have committed.**Matt 23:27, Rom 1:24, Rom 6:19, 2nd Cor 6:17, Gal 5:19, Eph 4:19, Eph 5:3, Eph 5:5, Col 3:5, 1st Thess 4:7** |